VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 92

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 6 సెప్టెంబర్ 2026

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి,కలంకౌంటర్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

**ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు..** జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు

- 2లో

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

- రూ.70 వేల కోట్ల పెట్టుబడి -- 7 వేల మందికి ఉద్యోగాలు
- TCS--HyperVault ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం





**హైదరాబాద్,కలంకౌంటర్ :** హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ (AI) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్? అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్? ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్? సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్? వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్? వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒపెన్? ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్? వాల్ట్ తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. ధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు. ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే

- 2లో

## పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం... 2 పెండింగ్ డీఏలను విడుదల చేస్తాం

- గత ప్రభుత్వం రద్దు చేసిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ
- ఈహెచ్‌ఎస్ స్ట్రీమ్ లైన్...
- 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల
- ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నాం: ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగుల హర్షం.. ప్రభుత్వానికి సహకరిస్తామని వ్యాఖ్య



**అమరావతి,కలంకౌంటర్ :** ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది.

**రూ.30 వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించాం..** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన

## గ్రామీణ ప్రజలకు పూర్తి స్థాయి తాగు నీటి భద్రత దిశగా పవన్ కళ్యాణ్ అడుగులు

- తాగు నీటి వ్యవస్థల బలోపేతానికి ఉన్న అన్ని అవకాశాలు సద్వినియోగంపై దృష్టి
- రాష్ట్రవ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ఫిల్టర్ బెడ్ల పునరుద్ధరణ పనులు
- లక్షలాది మందికి స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు
- ఇప్పటికే రూ. 26,000 కోట్లతో జేజేఎం-అమరజీవి జలధారల పనులు
- గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ తాగు నీటి పథకాలు
- రంగు మారిన నీరు, నాణ్యతలేని నీటి సరఫరాతో ఇబ్బందులుపడిన ప్రజలకు ఉపశమనం
- సమస్య తీవ్రత, స్థానిక అవసరాల ఆధారంగా పనులకు ప్రాధాన్యత
- ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలతో వేగవంతంగా అమలవుతున్న పునరుద్ధరణ చర్యలు
- గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యమన్న ఉప ముఖ్యమంత్రివర్యులు






**విజయవాడ, కలంకౌంటర్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విస్తృత స్థాయి కార్యచరణకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ తాగునీటి పథకాల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూ. 35 కోట్ల నిధులు కేటాయించి, దాదాపు 370 గ్రామాల పరిధిలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాల్లో పాడైన 340 ఫిల్టర్ బెడ్లు పునరుద్ధరించారు. తద్వారా సుమారు 25 లక్షల మందికి నాణ్యమైన తాగునీటి సరఫరా చేస్తున్నారు. జల్ జీవన్ మిషన్ 2.0 మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులతో గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణ, సంరక్షణ చర్యలు చేపడుతున్నారు.

**గ్రామీణ తాగునీటి వ్యవస్థ బలోపేతం దిశగా ఎన్నో కార్యక్రమాలు..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి వ్యవస్థలను బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తున్నారు. జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధారల ద్వారా దాదాపు రూ. 26,000 కోట్ల విలువైన పనులు ముందుకు తీసుకువెళున్నారు. చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రూ. 7,910 కోట్లతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల ద్వారా వచ్చే 30 ఏళ్లలో 1.21 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలు తీర్చనున్నారు. మరో పది మల్టీవిలేజ్ స్కీం పథకాలకు రూ. 9,355 కోట్లు మంజూరు చేశారు. అత్యంత తీవ్ర నీటి ఎద్దడి కలిగిన 3 వేల గ్రామాలను గుర్తించి, రూ. 1,814 కోట్లతో సింగిల్ విలేజ్ వాటర్ స్కీంల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటితోపాటు గత ప్రభుత్వం అరకొర పనులు చేసి వదిలివెళ్లిన పులివెందుల, డోన్, ఉద్దానం తదితర తాగునీటి పథకాల పనులు పూర్తి చేస్తున్నారు. వీటితో పాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో 7,439 గ్రామీణ తాగునీటి పనుల క్రమబద్ధీకరణ, విస్తరణ నిమిత్తం రూ. 4,054 కోట్ల కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు చేరాలన్న లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు. గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల సమస్యలు ఉన్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో గ్రామీణ తాగునీటి పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఫిల్టర్ బెడ్లు దెబ్బతిని, నీటి నాణ్యత తగ్గిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో రంగు మారిన నీరు సరఫరా కావడం, శుద్ధి వ్యవస్థలు సక్రమంగా పని చేయకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావం చూపాయి. గ్రామాల్లో సైతం ప్రజలు తాగునీటి అవసరాలు తీర్చుకునేందుకు డబ్బు వెచ్చించాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల సమగ్ర పరిశీలనకు

- 2లో

## జువైనెల్ జస్టిస్ చట్టం--2015 అమలుకు దశాబ్దం పూర్తి

- భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశం
- బాలల సంరక్షణ మనందరి ఉమ్మడి బాధ్యత....
- గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్







**విజయవాడ, కలంకౌంటర్ :** జువైనెల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం--2015 అమలుకు దశాబ్దం పూర్తైన సందర్భంగా "చట్టం అమలు -- దశాబ్దం ప్రస్థానం, భవిష్యత్ కార్యాచరణ" అంశంపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశాన్ని శనివారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ హాజరై మాట్లాడుతూ.. ఈ సందర్భంగా జస్టిస్ లిసా గిల్ మాట్లాడుతూ, ఈ సదస్సు కేవలం లాంఛనప్రాయ కార్యక్రమంగా ముగిసిపోకుండా, బాలల భవిష్యత్తు కోసం చేసే కీలక పెట్టుబడిగా ప్రతి ఒక్కరూ భావించాలని పిలుపునిచ్చారు. చట్టంతో విభేదించిన బాలలైనా, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన బాలలైనా వారిని ముందుగా పిల్లలుగానే చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలు, పేదరికం, సహజ దుర్బలత్వాన్ని అర్థం చేసుకుని వారికి అండగా నిలవాలని సూచించారు. దేశవ్యాప్తంగా జువైనల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక బాలల రక్షణ యూనిట్లు వంటి వ్యవస్థలు విస్తరించినప్పటికీ, శిక్షణ పొందిన మానవ వనరుల కొరత, బాలల అనుకూల విధానాల అమలులో లోపాలు వంటి సవాళ్లు ఇంకా ఉన్నాయని తెలిపారు. వీటిని అధిగమించేందుకు మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు వంటి కొత్త సవాళ్లు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని జస్టిస్ లీసా గిల్ పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు న్యాయ, పోలీసు, మహిళా--శిశు సంక్షేమ శాఖలు వేగంగా, సమన్వయంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల రక్షణలో ఏ ఒక్క వ్యవస్థ ఒంటరిగా పనిచేసి ఆశించిన ఫలితాలను సాధించలేదని, పోలీసు, న్యాయ వ్యవస్థ, మహిళా--శిశు సంక్షేమ శాఖలు, న్యాయ సేవాధికార సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో పనిచేసినప్పుడే సమర్థవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద భిక్షాటన చేస్తున్న పిల్లలను చూసి నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా స్పందించాలని పిలుపునిచ్చారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ ద అవార్డుల ప్రదానోత్సవంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



- 2లో

## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు.

# ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఘనంగా సత్కారం

● తోట వెంకటేశ్వర్లు సేవలు ఆదర్శనీయం: కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం



**కావలి,కలంకౌంటర్ :** కావలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులభించింది. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యాబోధనలో నాణ్యతను పెంచడంతో పాటు, పాఠశాలసర్వతో ముఖాభివృద్ధికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. స్థానిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) బాలాజీరావు చేతుల మీదుగా ఆయనను ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. తోట వెంకటేశ్వర్లుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కడం పట్ల కావలి మండల ప్రజలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# డాక్టర్ కందుల ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు







**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ప్రతిఒక్కరి జీవితంలో టీచర్ ఓ సూపర్ హీరో పాత్ర పోషిస్తారని, కానీ ఆ సూపర్ హీరో ఇచ్చిన స్ఫూర్తి ఎప్పటికీ మనల్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుందని, విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో వెలకట్టలేని త్యాగాలు చేసిన ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు అని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. 32వ వార్డు అల్లిపురంలోని నేరేళ్ళ కొనేరులో తన కార్యాలయంలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు ప్రొఫెసర్లను, పలువురు మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు అల్లిపురంలోని కర్ణాల వీధిలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుప్పిలి ఆనందరావును (93) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు జనసేన యువ నాయకులు కె.బద్రీనాథ్, కె.కేదార్నాథ్, కాంగ్రెస్ నాయకులుకుప్పిలి మల్లిఖార్జున రావు, ప్రొఫెసర్ డాక్టర్ అన్నెపు బాలకృష్ణ, ప్రొఫెసర్ డాక్టర్ త్రినాథ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రత్నాజీ, గాయత్రి కె.కృష్ణ, సీపీఐ బుజ్జి, శాలివాహన, ఆదిబాబు, జాన్సీ,యాదగిరి శ్రీను, నీలబాబు,రమేష్ పాడి, హేమ, డి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# గోకులాష్టమి కార్యక్రమం లో సి హెచ్ ఆర్






**జంగారెడ్డిగూడెం,కలంకౌంటర్ :** విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో గోకులాష్టమి కార్యక్రమ0లో ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ,బిజెపి నాయకులు కొప్పాక శ్రీనివాస్ ,డాక్టర్ చామతి శివరాం, సొసైటీ ప్రెసిడెంట్ మానికల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యూనివర్శిటీల్లో ఫ్యాకల్టీ రిక్రూట్ మెంట్

● యూనివర్శిటీల్లో విద్యాసంస్కరణలపై దృష్టి సారించాం ● ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో నెం.1గా నిలపడమే నా ధ్యేయం ● మరో మూడు డిఎస్సీలను కూడా విజయవంతంగా నిర్వహిస్తాం ● 2లక్షలమంది ఉపాధ్యాయులను రిక్రూట్ చేసిన ఘనత సిబిఎన్ దే ● ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను దేశానికే రోల్ మోడల్ చేద్దాం ● గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**అమరావతి,కలంకౌంటర్ :** దశాబ్దాలుగా జరగని యూనివర్సిటీ ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ కూడా పారదర్శకంగా నిర్వహించి, వచ్చే ఏడాది ఏప్రిల్‌కి ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ని నియామకాలు పూర్తిచేసి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేస్తామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడ ఎ-1 కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి మంత్రి లోకేష్ హాజరైన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ప్రజాప్రభుత్వంలో 2029లోగా మొదటి డీఎస్సీ ఏవిధంగా పారదర్శకంగా నిర్వహించామో, రాబోయే మూడు డీఎస్సీలు కూడా అలానే నిర్వహిస్తాం. నాకు క్రమశిక్షణ నేర్పిన తొలి గురువు అమ్మ. సమాజంలో గౌరవంగా నిజాయితీగా ఎలా బతకాలో నేర్పించింది నా తండ్రి చంద్రబాబు నాయుడు.

**డిఎస్సీ అంటే సిబిఎన్... సిబిఎన్ అంటే డిఎస్సీ!..** భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు జన్మించిన రోజునే మనందరం టీచర్స్ డేగా జరుపుకుంటున్నాం. బిజీ షెడ్యూలులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు హాజరయ్యారు. ఇది విద్య, గురువుల పట్ల ఆయనకున్న గౌరవం. సీబీఎన్ హయాంలో 14 డీఎస్సీలు నిర్వహించగా, సుమారుగా రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియమితులయ్యారు. సీబీఎన్ అంటే డీఎస్సీ... డీఎస్సీ అంటే సీబీఎన్. ముఖ్యమంత్రి గా 4వసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం పెట్టింది డీఎస్సీ పైనే. ఆనాడు నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తానని హామీ ఇచ్చాను, 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత తీసుకున్నాను. ఈరోజు మా విద్యాశాఖ ఆ హామీని అమలుచేసి చూపించింది. పనిచేసేవాళ్లకే రాళ్ల దెబ్బలు ఉంటాయి. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు ఈరోజు నాపై అనేక ఆరోపణలు చేస్తున్నారు. ఏమీ పర్వాలేదు. నేను భయపడను.

**ఉపాధ్యాయులపై పవిత్రమైన బాధ్యత..** ఇక్కడున్న ఉపాధ్యాయులందరి పైన ఒక పవిత్రమైన బాధ్యత ఉంది. ఈరోజు ఇంట్లో కన్నా ఎక్కువ సమయం పిల్లలు మనతో ఉంటారు. విలువలు, విద్య, క్రమశిక్షణ పిల్లలు మన దగ్గర నేర్చుకుంటారు. ఈరోజు నేను ఈ స్థాయికి రావడానికి తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే ప్రధాన కారణం. అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన నెలకి నేను పుట్టాను. ముఖ్యమంత్రి మనుమడు అయి-ననంత మాత్రాన స్కూలులో డిసిప్లిన్ తప్పితే టీచర్లు ఒప్పుకునేవారు కాదు. క్రమశిక్షణే ఈరోజు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాల్సిన పవిత్రమైన బాధ్యత గురువులపై ఉంది. స్విట్జర్లాండ్ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన యోహాన్ హెన్రిచ్ పెస్టలోజ్జి "+అజవ





ఎవ ఖ ఎష్ట్రఅశ్రీఁస టశీతీ ంవజవఅ ఎముతీం. ఆ తర్వాత ఎవరు ఆ పిల్లాడిని మార్చలేరు. అని చెప్పారు. ఆ శక్తి ఇక్కడున్న ఉపాధ్యాయుల్లో ఉంది.

**యూనివర్శిటీలను కూడా నెం.1గా తయారుచేస్తాం...** ఉపాధ్యాయుల ట్రాక్ రికార్డు, అద్భుతాలు చూసి 175 మందిని ప్రభుత్వం గుర్తించడం జరిగింది. గత ఏడాది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో ఒక టీమ్‌ని సింగపూర్‌కు పంపాం. మరికొంత మందిని ఫిన్లాండ్‌కు పంపాం. అక్కడ మెరుగైన బోధనా పద్ధతులను అధ్యయనం చేసి, ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ని ప్రపంచంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం. మీ అందరికీ మరో 10 మంది ఉపాధ్యాయుల చొప్పున అనుసంధానిస్తాం. వ్యవస్థను ఇంకా మెరుగుపరచాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆ ఛాలెంజ్ స్వీకరించాలని ఇక్కడున్న ఉపాధ్యాయులను కూడా కోరుతున్నాం. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తప్పనిసరిగా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూడా ఎక్స్‌పోజర్ విజిట్స్ ఏర్పాటు చేసి, మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నంబర్ వన్ చేసేందుకు కృషిచేస్తాం.

**టీచర్లలో అద్భుతమైన శక్తి దాగి ఉంది..** ఒక టీచర్ పక్షి ఎలా ఎగురుతుంది అనేది క్లాస్‌రూమ్‌లో నేర్పించారు. దాని తర్వాత టీచర్ ఏకంగా బీచ్ దగ్గరకు తీసుకెళ్లి పిల్లలందరికీ --- పక్షులు ఎలా ఎగురుతాయో అని అద్భుతంగా వివరించారు. ఆ టీచర్ పేరు శివ సుబ్రహ్మణ్యం. ఆ బ్యాచ్‌లో ఒక వ్యక్తి ఉన్నారు. ఆయన పేరు ఏపీజే అబ్దుల్ కలాం గారు. ఆ టీచర్ ప్రాక్టికల్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేసినప్పుడు అబ్దుల్ కలాం గారికి ---నేను ఒక మిసైల్ మ్యాన్ అవ్వాలి" అన్న ఆలోచన వచ్చింది. అలాంటి శక్తి మీ అందరిలో ఉంది. ఇక్కడున్న ఉపాధ్యాయులే కాదు, ఈరోజు లైవ్‌లో చూస్తున్న ప్రతి ఉపాధ్యాయుడిలో శక్తి ఉంది. ప్రాక్టికల్ లెర్నింగ్ అనేది చాలా చాలా అవసరం. మేము చేయగలిగింది టెక్స్ట్‌బుక్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్, వీడియోస్, క్లిక్కర్స్ అందించడం --- అవన్నీ మీరు చూస్తున్నారు. ప్రాక్టికల్‌గా నేర్పాల్సిన బాధ్యత ఇక్కడున్న ఉపాధ్యాయుల పైన ఉంది. ఒక్క టీచర్ అబ్దుల్ కలాం గారిని ఏ స్థాయికి తీసుకొచ్చారో ఒకసారి అంతా ఆలోచించాలి. సైంటిస్ట్‌గా, మిసైల్ మ్యాన్‌గా, భారతరత్న అవార్డు గ్రహీతగా, భారత రాష్ట్రపతిగా పనిచేసి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగారు. మీ అందరిపై కూడా ఆ పవిత్రమైన బాధ్యత ఉంది.

**అంగన్ వాడీ నుంచి పీజీ వరకూ నెంబర్ వన్ చేద్దాం..** టీచర్ గా ప్రభావవంతమైన పాత్ర పోషించిన రెండో వ్యక్తి సావిత్రిబాయి ఫూలే గారు. 10 సంవత్సరాలకే ఆమెకు పెళ్లి చేశారు. ఆమె కాలంలో మహిళలు చదువుకోవడమే నేరం. "నేను చదువుతాను, ఉన్నత విద్యకు వెళ్తాను" అని చెప్పి ముందడుగు వేశారు. మొత్తం విద్యావ్యవస్థను మార్చిన ఫస్ట్ ఉమెన్ టీచర్ ఆఫ్ ఇండియాగా ఆమె తయారయ్యారు. పట్టుదల, కమిట్‌మెంట్ ఏ స్థాయికి తీసుకెళ్తుందో చెప్పడానికి ఒక అద్భుతమైన ఉదాహరణ. వారిని స్ఫూర్తిగా తీసుకుని నేను విద్యాశాఖను నేను ఎంచుకున్నాను. అంగన్‌వాడీ దగ్గర నుంచి పీజీ వరకు ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో నంబర్ వన్ గా చేయడమే నా లక్ష్యం.

**10వేల స్కూళ్లలో వన్ క్లాస్ -- వన్ టీచర్..** గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడాను ఉపాధ్యాయులంతా గమనించాలి. గతంలో మీరు వద్దన్నా జీవో 117 తీసుకొచ్చారు. దానివల్ల సుమారుగా 12 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారు. నేను పాదయాత్ర చేస్తున్నప్పుడు ఈ విషయాన్ని టీచర్లు చెప్పారు. ఆనాడు కొంతమంది ఉపాధ్యాయులను ఏకంగా మద్యం షాపుల ముందు నిలబెట్టారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను పారదర్శకంగా నడిపించాలన్న ఆలోచనతో మొదట జీవో 117ని రద్దు చేశాం, అందరితో మాట్లాడి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థను తీసుకురావడం జరిగింది. మేం అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం 3 శాతం పాఠశాలల్లోనే 'వన్ క్లాస్ -- వన్ టీచర్' ఉండేవారు. ఇప్పుడు 33 శాతం పాఠశాలలకు పెంచి, 10 వేల ప్రాథమిక పాఠశాలల్లో 'వన్ క్లాస్ -- వన్ టీచర్' విధానం తీసుకొచ్చాం.

# ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

● ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

**ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు..** ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు.. అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతోపాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.

**ఫిర్యాదులపై తక్షణ స్పందన..** ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజన వాడ అనే పేర్లను మార్చాలంటూ పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. గిరిజనులు ట్రైకార్ రుణాలను పెంచాలని వచ్చిన అభ్యర్థనపైనా సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం... 2 పెండింగ్ డీఏలను విడుదల చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం. గత పాలకులు ఉద్యోగులను దగ్గరకే రానీయలేదు. రివర్స్ పీఆర్సీ ఇచ్చారు... అలాంటి పరిస్థితులు ఉద్యోగులు మరిచిపోవద్దు. గత ప్రభుత్వం రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను కూడా పెండింగులో పెట్టింది. ఉద్యోగులను అవమానించేలా వాలంటరీలతో కరపత్రాలు పంపిణీ చేయించారు.. హోర్డింగులు పెట్టించారు... పేపర్లో ప్రకటనలు ఇచ్చారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మధ్యవర్తులతోనే మాట్లాడే పరిస్థితి నాడు ఉండేది. సమస్యల పరిష్కారం కోసం నాటి సీఎం కాళ్లు పట్టుకోవాలని అప్పుడు మంత్రులుగా ఉన్న వారు కామెంట్లు చేశారు... అవమానించారు. మంచికి చెడుకు ఉన్న వ్యత్యాసాన్ని ఉద్యోగులందరూ గుర్తించాలి.



మేం ఉద్యోగులను గౌరవిస్తున్నాం... సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నాం. రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడకూడదని వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సానుకూలంగా ఉంటాం. ఆర్థిక వెసులుబాటు ఉంటే ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. 2014లో నాడు విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేశాం. విభజనకు వ్యతిరేకంగా పోరాడింది ఉద్యోగులే. వారిని గౌరవించాలని.. ఇబ్బందులు వస్తాయని తెలిసినా... 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల గురించి.. యూనియన్ల కోసం పని చేస్తారు. నేను రాష్ట్రం కోసం... ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**గత పాలకుల నిర్వాకం వల్ల పెళ్లిళ్లను వాయిదా వేసుకున్నాం: ఉద్యోగులు..** ఉద్యోగుల పెండింగ్ సమస్యలను.. డిమాండ్లను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై సమావేశానికి హాజరైన ఉద్యోగ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల సానుకూలత కనబరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో పీఎఫ్ లోన్లను కూడా ఇవ్వకుండా వేధించడం వల్ల పెళ్లిళ్లను కూడా వాయిదా వేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు మేలు చేసేలా ఉన్న అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను గత ప్రభుత్వం రద్దు చేసింది. దాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును పెంచినందుకూ కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్రానికున్న ఆర్థిక ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని... రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తమ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఉద్యోగులు వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు పూర్తి స్థాయి తాగు నీటి భద్రత దిశగా పవన్ కళ్యాణ్ అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రత, స్థానిక అవసరాలు మరియు ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలనుసారం ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు రాష్ట్రవ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ఫిల్టర్ బెడ్ల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బతిని, రంగు మారిన నీరు సరఫరా అవుతున్న గ్రామాలను గుర్తించి ఈ పునరుద్ధరణ ప్రక్రియను చేపట్టారు. నీటి శుద్ధి వ్యవస్థలో ఫిల్టర్ బెడ్లు అత్యంత కీలకమైన భాగం. నీటిలో సూక్ష్మ మలినాల తొలగింపునకు ఉపయోగపడతాయి. నాణ్యమైన తాగునీటి సరఫరాకు ఫిల్టర్ బెడ్ల సమర్థ నిర్వహణ అవసరమన్న అంశాన్ని గుర్తించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్తున్నారు.

**గుడివాడ గ్రామీణ తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం..** కృష్ణా జిల్లా, కంకిపాడు వేదికగా పల్లెపండుగ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెళ్లిన సందర్భంలో ఆ వేదికపైన గుడివాడ శాసన సభ్యులు తమ నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో ప్రజలు తాగునీటి సరఫరాలో నాణ్యతా లోపాల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారు. ఈ అంశంపై తక్షణం స్పందించిన ఉప ముఖ్యమంత్రివర్యులు ఆ నియోజకవర్గంలో తాగునీటి నాణ్యతపై క్షేత్రస్థాయి సర్వేకు ఆదేశాలు ఇచ్చారు. 44 గ్రామాల తాగునీటి అవసరాలు తీర్చే 40 ఫిల్టర్ బెడ్లు దెబ్బతిన్నట్లు గుర్తించి, రూ. 3.80 కోట్లతో వాటి పునరుద్ధరణ ప్రక్రియ తక్షణం పూర్తి చేశారు. అంతేకాదు వలివర్తిపాడు, మల్లాయపాలెం గ్రామాల్లో జరుగుతున్న నీటి శుద్ధి పనులను స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. విజయనగరం గొర్ల గ్రామంలో అతిసారం ప్రబలినప్పుడు ఆ ప్రాంత పర్యటనలో భాగంగా తాగునీటి సరఫరాలో లోపాలను గుర్తించి, తక్షణ మరమ్మతులకు ఆదేశాలు ఇచ్చారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికీ రోజుకు 55 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలన్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రతి గ్రామానికీ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్టు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# వైభవంగా శ్రీ కనేటమ్మ తల్లి గ్రామోత్సవం






**కావలి,కలంకౌంటర్ :** నెల్లూరు జిల్లా, కావలి మండలం, ఆనేమడుగు పంచాయతీ పరిధిలోని కట్టకింద పాలెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కనేటమ్మ తల్లి గ్రామోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు కావలి శాసనసభ్యుడు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం:** గ్రామోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అర్చకులు, కూటమి నాయకులు, గ్రామస్థులు మంగళవాయిద్యాలు, పూలమాలలతో ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం అందించారు. అభివృద్ధి పథంలో నియోజకవర్గం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల ఉత్సవాలు ప్రజల్లో సోదరభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్నినింపుతాయన్నారు. కట్టకింద పాలెం గ్రామోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని, ఆనేమడుగు పంచాయతీ అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ఉత్సవాల నిర్వహణలో చురుగ్గా వ్యవహరించిన సురేష్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# ఉపాధ్యాయుల కు శుభాకాంక్షలు తెలిపిన చవేరా



**కావలి,కలంకౌంటర్ :** పూజనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఉపాధ్యాయుల అందరికి చవేరా ఫర్నిచర్ ఛైర్మన్ చన్నా వెంకట్రామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో తనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులందరికి ముందుగా పాదాభివందనం తెలిపారు. లోకజ్ఞానం, లౌకిక జ్ఞానం, సామాజిక స్పృహ, సాధారణ జ్ఞానం పట్ల నాకు గల శ్రద్ధతో వివిధ సందర్భాలలో అనేకమంది ఉపాధ్యాయులను, అనుభవజ్ఞులైన పెద్దలను నిస్సంకోచంగా అడిగిన వెంటనే నాకు మంచి సలహాలు ,సూచనలు ఇచ్చి నా అభివృద్ధికి సహకరించిన గురుతుల్యులందరకి అనేకానేక కృతజ్ఞతాపూర్వక వందనాలు తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు స్వీకరించిన ఉపాధ్యాయ మిత్రులందరికీ హార్దిక శుభాభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల అందరికీ ఒక మనవిజేశారు. మీ పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఉంటే చాలా సంతోషం. అలాంటి వారికి అభినందనలు కూడా. ఒకవేళ మీ పిల్లలు ఎవరైనా ప్రభుత్వ పాఠశాలలో కాకుండా ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ ఉంటే.. మీరు పని చేస్తూ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మిగిలిన పిల్లల్లో స్ఫూర్తి నింపాలని కోరారు. ఎందుకంటే.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో మాట్లాడుతూ... ప్రస్తుతం దేశంలో ఉండే అనేకమంది ముఖ్యమంత్రులతో సహా ప్రధానమంత్రి వరకూ పల్లెటూర్లలో, ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యాభ్యాసం చేసిన వారేనని చెప్పారు. ఈ విషయం మనలో చాలామందికి తెలిసినదే కూడా. అయితే ఈ సందర్భంగా మరో విషయం గుర్తు చేయదలచుకున్నాను. వీరందరూ కూడా మాతృభాషలోనే ప్రాథమిక, ఉన్నత విద్యలను అభ్యసించిన వారే. కనుక మన పిల్లలు ఉద్యోగాలతో సరిపెట్టుకోకుండా.. ఉన్నత పదవులలో ఉండాలంటే, అలాగే కొద్దిపాటి పాఠశాల చదువుతూనే ప్రతిభ కలిగిన గొప్ప పారిశ్రామిక, వ్యాపారవేత్తలై మరో పదిమందికి ఉపాధి కల్పించగలిగిన స్థాయికి ఎదగాలంటే.. ప్రభుత్వ పాఠశాలలలో విద్యా బోధనలో స్థానిక భాషకు ప్రాధాన్యమిస్తూ, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో ఇప్పటికీ కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని వినయ పూర్వకంగా చవేరా కోరారు. తమ కుటుంబంలో కూడా ఇదే విధానం అమలు జరిపేందుకు ప్రయత్నిస్తాను అని చవేరా వెంకట్రామయ్య అన్నారు.

# నందమూరి హరికృష్ణ సేవా స్ఫూర్తి చిరస్మరణీయం

### -తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్



**నిమ్మకూరు,కలంకౌంటర్ :** స్వర్గీయ నందమూరి హరికృష్ణ గారి జయంతి సందర్భంగా నిమ్మకూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లో ఎన్టీఆర్ కుమారులు నందమూరి రామకృష్ణ గారు ముఖ్య అతిథిగా, టిడిపి నాయకులు కొనగళ్ళ నారాయణరావు గారు, ఎమ్మెల్యేలు వల్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణ ప్రసాద్, వీరంకి గురుమూర్తి గార్లతో పాటు మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్రప్రసాద్ గారు పాల్గొని హరికృష్ణ గారి చిత్రపటానికిపూల మాలలు వేసి నివాళులు అర్పించారు,మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ గారు ప్రారంభించిన రాజకీయ ప్రస్థానంలో హరికృష్ణ గారు కూడా కీలకంగా పనిచేశారనీ. తెలుగుదేశం పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయి అని అన్నారు. ఆయన స్పష్టమైన మాట తీరు ధైర్యం సేవాభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని రాజేంద్రప్రసాద్ అన్నారు. కొనకళ్ళ నారాయణరావు గారు మాట్లాడుతూ... .ప్రజలతో ఎంతో ఆత్మీయంగా ఉండే హరికృష్ణ గారు, కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా చూసుకునేవారు. అని అన్నారు, ఈ కార్యక్రమంలో టీడీపీరాష్ట్ర నాయకులు గుమ్మడి గోపాలకృష్ణ గారు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, చేన్నపాటి గాంధీ, పేరేపి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా పురస్కారం అందుకున్న విజయలక్ష్మి




**కనిగిరి,కలంకౌంటర్ :** కనిగిరి పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె విజయలక్ష్మి మార్కాపురం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత, జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు చేతుల మీదుగా ఆమె అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థినుల విద్యా ప్రమాణాల పెంపు, విద్యాబోధనలో నాణ్యత, విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించడం తదితర అంశాల్లో ఆమె అందించిన సేవలను గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలి పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయురాలిగా విజయలక్ష్మి చేస్తున్న కృషికి జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఉప విద్యాశాఖాధికారి సంజీవని, మండల విద్యాశాఖాధికారులు రమణారెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మిని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు విద్యాభిమానులు, పాఠశాల సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గురుపూజా మహోత్సవం

-కావలి,కలంకౌంటర్ :

# కూటమిపాలనలోనే అభివృద్ధితో కూడిన సంక్షేమం - ఎమ్మెల్యే ఇంటూరి

- కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం
- నలదలపూరులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం





**కందుకూరు,కలంకౌంటర్ :** రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా... వలేటివారిపాలెం మండలం నలదలపూరు గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత 1.75 కోట్ల రూపాయలతో గ్రామంలో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లు, గ్రామం నుంచి దప్పలంపాడు వెళ్లే వైపు నిర్మించిన తారురోడ్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ గ్రామం లో ముఖ్యమంత్రి సహాయనిధి పథకంద్వారా 17 మందికి 12 లక్షల రూపాయలను అందించామని, పురాతన రంగనాయక స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి సిజిఎఫ్ ద్వారా సుమారు కోటి రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పారు. నియోజకవర్గంలో చెరువులు, పంట కాలువలను 15 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు, ఇళ్ల స్థలాలు, తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరగా.... త్వరలోనే పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 20 లక్షలు కేటాయించామని నాగేశ్వరరావు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులకు విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు అత్తోట సురేష్, చెరువు నీటి సంఘం అధ్యక్షులు అత్తోట రవి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బందిపై ఎమ్మెల్యే ఇంటూరి సీరియస్

- మీ ప్రవర్తనపై ఫిర్యాదులు వస్తున్నాయి
- రోగులపట్ల మర్యాదగా వ్యవహరించండి
- సేవలు సక్రమంగా అందించండి
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు






**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం నిర్వహించగా శాసన సభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న సరిగా లేదని, పదేపదే ఫిర్యాదులు వస్తున్నాయని సీరియస్ అయ్యారు. పేదలు ఎక్కువగా వచ్చే ఈ ఆస్పత్రిలో, సిబ్బంది ఇలా ప్రవర్తిస్తే ఎలా అని ప్రశ్నించారు. బాధ్యతగా పనిచేయండి, లేకుంటే వెళ్లిపోండి... అంటూ ఘాటుగా మందలించారు. రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించడంతోపాటు వైద్య సేవల్లో ఎలాంటి లోటు రానివ్వకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచినప్పుడు జనరేటర్ సకాలంలో ఆన్ చేయకపోవడం, సదరం సర్టిఫికెట్ల విషయంలో జాప్యంపైనా ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇకనుంచైనా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఈఎన్ టి, రేడియాలజీ వైద్యుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని.... ఎమ్మెల్యే ఫోన్ లో ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిశీలించారు. సొంత నిధులతో షెడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ గడ్డం మాలకొండయ్య, 55 వేల రూపాయలతో ఆసుపత్రికి బల్లలు అందించిన పిడికిటి వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంద్రాణి, అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, సిగా తిరుపాలు, ముప్పల భూషయ్య, మీనాకుమారి పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని మద్దినేని సునిత



**కందుకూరు,కలంకౌంటర్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా వలేటివారిపాలెం మండలం సింగమనేనిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న మద్దినేని సునితను 2026 ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక చేశారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సునీత దంపతులను ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు,ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, డి ఈ ఓ రేణుక ఘనంగా సన్మానించి మెమంటోను అందజేశారు. ఈమె 2005 సం లో సి ఎస్ పురం మండలం ముండ్లపాడు నందు మొదటి పోస్టింగ్ పొందియున్నారు. 2009 సం న కలవళ్ళ ప్రాథమిక పాఠశాల యందు, 2017 నుండి నలదలపూరు ప్రాథమిక పాఠశాల యందు పనిచేసి ఉన్నారు. 2025నుండి ప్రస్తుతం శింగమనేనిపల్లె ప్రాథమిక పాఠశాల యందు పనిచేయుచున్నారు. మార్చ్ 2022 అంతర్జాతీయ విద్యారంగం తరుపున మహిళా దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చే ఎంపవరింగ్ వుమెన్స్ అవార్డ్-2022, 2025 సం॥వలేటివారిపాలెం మండల స్థాయి బెస్ట్ టీచర్ అవార్డు, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 2025న ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. వారి ఉత్తమ బోధనలకు గాను నేడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా వలేటివారి పాలెం మండలం తరుపున జిల్లా ఉత్తమ ఉపాధాయురాలు అవార్డు ప్రకటించి యున్నారు. వీరితో పనిచేసియున్న సహచర ఉపాధ్యాయులు, వలేటి వారి పాలెం మండలం ఎం ఈ ఓ -1 మాల్యాద్రిరెడ్డిగారు,ఎం ఈ ఓ -2 మల్లిఖార్జునగారు, ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. తమ ఊరి పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయురాలికి అవార్డు రావటం తమకెంతో ఆనందంగా ఉందని గ్రామస్థులు హర్షాతిరేకాలు తెలియజేశారు. తనకి శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆమె ధన్యవాదములు తెలిపారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా టీచర్స్‌డే వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి, కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ డా. కె. రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి కేక్ కట్ చేసి ఉపాధ్యాయుల పట్ల తమ ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మొత్తం విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడుతూ "గురువు పాఠాలు మాత్రమే కాదు... జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని, వారి కృషి వల్లే సమాజానికి మంచి పౌరులు, ఉత్తమ ఇంజినీర్లు, బాధ్యతగల వ్యక్తులు రూపుదిద్దుకుంటారని అన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ఆశీస్సులు, మార్గదర్శకత్వమే తమ విజయాలకు బలమని భావోద్వేగంగా పేర్కొన్నారు. అధ్యాపకులు విద్యార్థులు క్రమశిక్షణ, విలువలు, కష్టపడి పనిచేసే తత్వంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుక గురు-శిష్య బంధానికి ప్రతీకగా, పరస్పర గౌరవం, ప్రేమ, కృతజ్ఞతలను ప్రతిబింబిస్తూ ఆత్మీయ వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# మాలకొండలో 34వివాహాలు

### -- స్వామివారి ఆదాయం రూ 12,66,410/-లు

**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రావణ మాసం ఆఖరి శనివారం కావడంతో మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో 34వివాహాలు జరిగాయి. స్వామి వారి ఆదాయం రూ 12,66,410/- వచ్చాయని ఆలయ ఈఓ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. స్వామి వారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ స్వయంగా పర్యవేక్షించారు. ఒలేటివారిపాలెం ఎస్ ఐ ప్రేమ్ కుమార్ తమ సిబ్బంది తో కలసి బందోబస్త్ నిర్వహించడం జరిగింది.



## శక్తి గుడి లో అన్న ప్రసాద వితరణలో కొల్లు పునీత్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఈడేపల్లి శక్తి గుడి దేవాలయంలో శ్రావణమాస ముగింపు సందర్భంగా ఈరోజు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్ విచ్చేశారు ఆలయ ప్రతినిధి విన్నకోట నరసింహారావు ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా విన్నకోటనరసింహారావు, జోగి రామకృష్ణ,ఆళ్ల శివ, గద్దంరాజు మాట్లాడుతూ శ్రావణమాసం మొదలుకుని చివరి రోజు వరకు శక్తి గుడి దేవాలయంలో విశిష్ట పూజలు నిర్వహించి ఈరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అమ్మవారు శాంతి చెందటానికి ముత్తైదువులు, సుహాసినిలచే,108బిందెల పసుపు జలాలతోఅమ్మవారిని అభిషేకిస్తామని పేర్కొన్నారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు . ఈ కార్యక్రమంలో విన్నకోట నరసింహారావు, జోగిరామకృష్ణ, ఆళ్లశివ, గద్దంరాజు, విన్నకోట పెద్దోడు,వేముల బుజ్జి, దేవనూరి వీరబాబు సూదగాని అచ్యుత్,దుర్గ పుర ప్రముఖులు దేవాలయ కమిటీ ప్రతినిధులు దేవాలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సహాయ నిధికి 15 వేలు విరాళం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ వాసవి విద్యార్థి సహాయ నిధికి ముదినేపల్లి కి చెందిన పచ్చిగోళ్ళ ప్రసాద్ కుమార్ 15 వేలు విరాళం అందజేసినట్లు సహాయనిధి చైర్మన్ కొత్తగుండు రమేష్ తెలిపారు.గతంలో కూడా 10 వేలు విరాళం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కొత్తగుండు రమేష్ దాత పచ్చిగోళ్ళ ప్రసాద్ కుమార్ ను అభినందించారు.

## సెయింట్ జాన్స్ లోఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి పట్టణంలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినం ను పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో గతంలో ఇదే పాఠశాలలో 30 సంవత్సరాలకు పైగా పనిచేసినఉపాధ్యాయును లైన జోష్యుల రాజరాజేశ్వరి మరియు శ్రీధరమిల్లి జానకి లక్ష్మి లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా వారు 30 సంవత్సరాల క్రితం పరిస్థితులు జ్ఞాపకం చేసుకొని పాఠశాల వ్యవస్థాపకులైన కె కె మాథ్యూ ,రేచల్ మాథ్యూ ల కృషిని కొనియాడుతూ ప్రస్తుతం పాఠశాలనునిర్వహిస్తున్న సాబూ జాన్ మరియు ఝాన్సీ మేడం ల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాబూజన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగాగ విద్యా విషయాలందు మరింత నైపుణ్యం కలిగి బోధించాలని విజ్ఞప్తి చేశారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ సాబు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ భాష్యం రామకృష్ణను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు,కలంకౌంటర్ :** భాష్యం విద్యాసంస్థల అధినేత, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ శనివారం కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రామకృష్ణ కి సాదర స్వాగతం పలకడంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులను ఎంపీ కి నాగేశ్వరరావు పరిచయం చేశారు. వందల కోట్ల రూపాయలతో కందుకూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా రామకృష్ణ కి వివరించారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

(మొదటి పేజీ తరువాయి)




అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని అన్నారు. తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. టీసీఎస్? తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్–2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్–న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

## ఉపాధ్యాయులు కృషి మరువలేనిది



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పాఠ్యాంశాలతో పాటు విలువలు బోధిస్తూ, క్రమశిక్షణ నేర్పుతూ విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎప్పటికీ మరువలేనిదని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ లు అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ కార్యాలయంలో ఆగస్టు 15వ తేదీన మన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చే ఉత్తమ అసాధారణ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రెండు చింతల వెంకటరమణ , కృష్ణాజిల్లా కలెక్టర్ చే ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న అంబటి పూడి సుబ్రహ్మణ్యం, శివలంక ఉషా కిరణ్ లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రె పాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ ,బ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు, మోపర్తి సుబ్రమణ్యం, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, నిమ్మగడ్డ శ్రీధర్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వడ్లమన్నాటి మారుతి దివాకర్, కాళీపట్నం రఘు, ఎస్. నరేంద్ర కుమార్, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, సర్వా లలిత కుమారి, ఎం. ఉమాదేవి, పి. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీల్లో కొమ్మారెడ్డి విద్యార్థులకు పథకాల పంట






**బంటుమిల్లి ,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ సెక్రటరీ శ్రీ బి.ఎస్.వి. రమేష్ , మచిలీపట్నం ఆర్ట్ అకాడమి ప్రెసిడెంట్ పి. లలిత్ మోహన్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంధాలయం , మచిలీపట్నం నందుజరిగిన కృష్ణాష్టమి వేడుకలలో శ్రీ కృష్ణుడి లీలలు అనే అంశంపై విద్యార్థులకునిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలలో కొమ్మారెడ్డి విద్యార్థులు పతకాలను సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కృష్ణా, ఎన్.టి.ఆర్ జిల్లాల గ్రంధాలయ సంస్థ సెక్రటరీ కె.వి.రవికుమార్ , డిప్యూటీ లైబ్రేరియన్ బి.వి.రమణ , మచిలీపట్నం కార్పోరేషన్ 7 వ వార్డు కౌన్సిలర్ పి. ఛాయాదేవి లు పాల్గొన్నారు. , పతకాలు సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిధులుసర్టిఫికెట్స్ మరియు మెడల్స్ ను ప్రధానం చేశారు.. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య , డైరెక్టర్ ఁ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి గారు, స్కూల్ హెచ్ఎం. ఎన్.శ్రీనివాసరావు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, అభినందించారు.

### కొమ్మారెడ్డి లోఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

బంటుమిల్లి కొమ్మారెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి, దివంగత డాll సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి ఉపాధ్యాయుల విశిష్టత, వారి యొక్క త్యాగనిరతిని తెలియజేశారు. ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య మాట్లాడుతూ డాll సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శప్రాయమని, రాధాకృష్ణన్ గారి జీవిత విశేషాలను, గొప్పదానాన్ని తెలియజేశారు. భావిభారత పౌరులను తయారుచేసే నిత్యశ్రామికులు, నిరంతర జ్ఞానప్రదాతలు ఉపాధ్యాయులని, మనదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి కావలసిన అత్యుత్తమ విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని, ఒక విద్యార్థి వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా తీర్చిదిద్ది, జీవితంలో మంచి, చెడులు నేర్పేది, భవిష్యత్ కు కావలసిన అన్ని సామర్థ్యాలను నేర్పి భవితకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని తెలియజేసారు.ఈ సందర్భంగా తనకు విద్య నేర్పిన గురువులను గుర్తుచేసుకున్నారు. . ఈ కార్యక్రమంలో , వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ హెచ్.యం. ఎన్.శ్రీనివాసరావు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల వాగ్దానంగా మిగిలిన సామాజిక న్యాయం



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** దళితులు అనగారిన వర్గాలపై దాడులు పెచ్చుమేరగా సామాజిక న్యాయం ఎన్నికల వాగ్దానంగా పరిమితమైందని కుల వివక్ష పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 9న విజయవాడ పూలే అంబేద్కర్ భవన్లో కుల మత సామాజిక వివక్షత అనే అంశంపై జరుగునున్న సెమినార్ జరుగునున్నదని తెలిపారు. ఈ సమావేశంలో కుల వివక్ష పోరాట జాతీయ నాయకురాలు సుభాష్ యాగి తో పాటు పలువురు జాతీయ స్థాయి నాయకులు హాజరుకానున్నారని చెప్పారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళిత గిరిజనులపై వెనుకబడిన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని తమ హక్కులను ప్రశ్నించే అణగారిన వర్గాలపై రక్షించాల్సిన పోలీసులే రక్షకులుగా మారి కేసులు బనాయిస్తున్నారని పలు ప్రాంతాల్లో ప్రశ్నించిన వారిని పోలీసులే హత్య చేస్తున్నారని ఆరోపించారు రోజురోజుకీ పెరుగుతున్న ఈ వివక్షత పై దళిత సంఘాలు సామాజిక కార్యకర్తలు గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కుల, మత వివక్షత పై చర్యలు శూన్యంగా మారాయిని, వీటిని సాధించేందుకు ఐక్య పోరాటం అవసరమని తెలిపారు రానున్న రోజుల్లో జరుపబోయే పోరాటాలకు సమయుక్తంగా విజయవాడలో ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ చట్టబద్ధంగా దళితులకు రావాల్సిన హక్కుల గురించి పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తోందని ఉయ్యూరు మండలంలో బోళ్లపాడు గ్రామంలో దళిత స్మశాన వాటిక గురించి పలుపర్యాలు అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేసిన ప్రయోజనం కలగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలు నిరసిస్తూ ఐక్య ఉద్యమాన్ని స్థాపించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలు ఏకగ్రీవంగా ఆమోదం




**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఈ నెల మూడు నుంచి జరిగిన మండలంలోని పలు గ్రామాల గ్రామసభలలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ల జాబితా పై ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో వాటిని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి ఎస్ వి శేషగిరిరావు తెలిపారు. రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఉయ్యూరు మండలంలోని 11 గ్రామ పంచాయతీలలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ల జాబితా ల నందు అభ్యంతరాల సేకరణ పై నిర్వహించిన గ్రామసభలలో సదరు గ్రామపంచాయతీల ఓటర్ల జాబితాల నందూ ఎటువంటి అభ్యంతరములు రానందున వాటిని ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ తీర్మానాలు చెయ్యడం జరిగినదని ఆయన తెలిపారు శనివారం చినఒగిరాల గ్రామంలో నిర్వహింపబడిన గ్రామ సభలో శేషగిరిరావు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన గురు పూజోత్సవ కార్యక్రమం..



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం 'గురుపూజోత్సవ కార్యక్రమం' వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె. సత్య రాజేష్ సారథ్యంలో ఘనంగా జరిగింది . తొలుత డాక్టర్. కె.సత్య రాజేష్ సారథ్యంలో అధ్యాపకులు అందరూ కలిసి, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు అందరికీ, విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె .సత్య రాజేష్ మాట్లాడుతూ మన పూర్వీకులు తల్లిదండ్రులతో సమానంగా గురువుకు స్థానం కల్పించారని, అజ్ఞానాన్ని పోగొట్టి, సన్మార్గంలో నడిపించే గురువులను సత్కరించటం విద్యార్థులంతా ఒక సంస్కారంగా అలవర్చుకోవాలనే ఆకాంక్షను, ఆయన వెలుబుచ్చారు. అనంతరం అధ్యాపకులందరినీ డాక్టర్ సత్య రాజేష్ సారధ్యం లో ఘనంగా సత్కరించింది .ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి మరియు ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్. జి. బి .ఆనంద కుమార్ ,వాణిజ్య శాస్త్రవిభాగా ధిపతి మరియు ఐ. క్యూ.ఏ.సి కో ఆర్డినేటర్ ఆర్ . హిమాలినీ దేవి, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి జి. నిర్మల జ్యోతి, సీనియర్ అధ్యాపకులు నీరజ ,రత్న మొదలైన వారితో పాటు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీదెళ్లవారి నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు చీదెళ్ల వేణుగోపాలరావు నందా వారి వీధిలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. వేణుగోపాలరావుకి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో అల్లం వెంకటేశ్వర్లు,మురారిశెట్టి సుధీర్ కుమార్, చీదెండ్ల కృష్ణ, వేణుగోపాలరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com